నమస్తే తెలంగాణ
Telangana Today
నిపుణ
నమస్తే తెలంగాణ
హైదరాబాద్, మంగళవారం 6 మే 2025
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna


# నిర్ణీత నిడివి ఉండనిది.. కవలల కమిటీగా పిలిచేది

## ఆర్ఆర్‌బీ, గ్రూప్స్ ప్రత్యేకం

## పాలిటీ



**కేంద్ర శాసనసభ- పార్లమెంట్**

- కేంద్రస్థాయిలో ద్విసభా విధానం ఉంది. రాష్ట్రాల్లో ద్విసభా విధానం ఐచ్ఛికం కేంద్రస్థాయిలో 1919లో, రాష్ట్రస్థాయిలో 1935లో ద్విసభా విధానం ప్రవేశపెట్టారు.
- నిబంధన 79లో పార్లమెంటు నిర్వచనం ఉంది. పార్లమెంట్ అంటే లోక్‌సభ, రాజ్యసభ, రాష్ట్రపతి.
- రాష్ట్రపతి పార్లమెంటులో అంతర్భాగం. కానీ సభ్యుడు కాదు. లోక్‌సభలో గరిష్ఠ సభ్యుల సంఖ్య 552, ప్రస్తుతం ఉన్న సభ్యుల సంఖ్య 545.

**లోక్‌సభ**

- మొదటి లోక్‌సభలో గరిష్ఠ సభ్యుల సంఖ్య 525 గా నిర్ణయించారు. వాస్తవానికి 489 మాత్రమే ఉండేవారు.
- 31వ రాజ్యాంగ సవరణ ద్వారా 545కు పెంచారు.
- ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు నామినేట్ చేసే పద్ధతిని ప్రస్తుతం కొనసాగించడం లేదు.
- ఈ సంఖ్యను 1971 జనాభా మేరకు నిర్ణయించారు. సభ్యుల సంఖ్య 2000 సంవత్సరం వరకు మారకుండా 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా స్థిరీకరించారు.
- 2001లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ గడువు 2026 వరకు పొడిగించారు.
- లోక్‌సభ సభ్యులను ఓటర్లు ప్రత్యక్షంగా నియోజక వర్గాల ప్రాతిపదికపై ఫస్ట్ ఫాస్ట్ ద పోస్ట్ అనే పద్ధతిలో ఎన్నుకుంటారు. దీని అర్థం విన్నర్ గెట్స్ ఆల్.
- లోక్‌సభలో ఎస్సీ, ఎస్టీలకు వారి జనాభా మేరకు రిజర్వేషన్లు ఉంటాయి.
- ప్రస్తుత లోక్‌సభలో ఎస్సీలకు 84, ఎస్టీలకు 47 స్థానాలు రిజర్వ్ చేశారు. వీరి రిజర్వేషన్లు 2020 వరకు 2009లో 95వ రాజ్యాంగ సవరణ ద్వారా పొడిగించారు.
- 2020లో 104వ రాజ్యాంగ సవరణ ద్వారా రిజర్వేషన్లను 2030 వరకు పొడిగించారు. అయితే ఈ పొడిగింపు ఆంగ్లో ఇండియన్ల నామినేషన్‌కు వర్తించదు.

**మహిళా రిజర్వేషన్లు- 106వ రాజ్యాంగ సవరణ చట్టం (2023)**

- 2023, సెప్టెంబర్ 19న లోక్‌సభలో 128వ రాజ్యాంగ సవరణ బిల్లుగా ప్రవేశపెట్టారు.
- లోక్‌సభ దీన్ని 2023, సెప్టెంబర్ 20న ఆమోదించగా రాజ్యసభ సెప్టెంబర్ 21 ఆమోదించింది.
- 2023లో రాష్ట్రపతి ఈ బిల్లుకు ఆమోద ముద్ర తెలిపారు. తర్వాత ఇది 106వ రాజ్యాంగ సవరణ చట్టంగా మారింది.

**ముఖ్యాంశాలు**

- మహిళలకు లోక్‌సభలో, రాష్ట్ర విధాన సభలో 33.33 శాతం (1/3వ వంతు) సీట్లు రిజర్వ్ చేస్తారు.
- ప్రకరణ 239 (ఎఎ) తర్వాత వచ్చే బీఏ, బీబీ, బీసీ క్లాజుల ప్రకారం కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీ శాసనసభలో మహిళలకు 33.33 శాతం రిజర్వేషన్లు ఉంటాయి.
- ప్రకరణ 330(ఎ) ప్రకారం లోక్‌సభలో మహిళలకు 33.33 శాతం రిజర్వేషన్లు ఉంటాయి.
- ప్రకరణ 334(ఎ) ప్రకారం ఈ రిజర్వేషన్లు ప్రారంభం నుంచి 15 సం.లు అమల్లో ఉంటాయి.
- వీటి అమలు నూతన జనాభా లెక్కలు సేకరించిన తర్వాత అంటే 2031 సం. తర్వాత ప్రభుత్వం నిర్ణయించిన తేదీ నుంచి అమల్లోకి వస్తాయి.
- ఇందులో అన్ని స్థానాల్లోను ఎస్సీ, ఎస్టీ మహిళలకు 1/3వ వంతు స్థానాలు రిజర్వ్ చేస్తారు.

**రాజ్యసభ**

- రాజ్యసభలో గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ఇందులో 238 మంది పరోక్షంగా నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో రాష్ట్ర విధాన సభ్యులతో ఎన్నికవుతారు.
- మిగిలిన 12 మందిని వివిధ రంగాలకు చెందిన నిష్ణాతులను రాష్ట్రపతి నామినేట్ చేస్తారు.
- ప్రస్తుతం రాజ్యసభలో 245 మంది సభ్యులు ఉన్నారు.
- రాజ్యసభ శాశ్వత సభ. లోక్‌సభలా రద్దు కాదు.
- సభ్యులు ఆరేళ్ల పదవీ కాలానికి ఎన్నికవుతారు.
- ప్రతి రెండేళ్లకు మూడో వంతు సభ్యులు పదవీ విరమణ చేస్తారు.
- రాజ్యసభకు ద్వైవార్షిక ఎన్నికలు జరుగుతాయి.
- రాజ్యసభ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది.
- అత్యధికంగా ఉత్తరప్రదేశ్ నుంచి 31 మంది సభ్యులు, అతి తక్కువగా అసోం మినహా అన్ని ఈశాన్య రాష్ట్రాలు, గోవాలో ఒక స్థానం ఉంది.

**సమావేశాలు**

- పార్లమెంటు ఏడాదికి రెండుసార్లు సమావేశం కావాలి.
- సమావేశాల మధ్య కాలం ఆరు నెలలకు మించరాదు.
- ప్రస్తుతం ఏడాదికి 3 పర్యాయాలు సమావేశం కావడం ఆనవాయితీ.
- అవి బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి-ఏప్రిల్, వర్షాకాల సమావేశం జూలై-ఆగస్టు, శీతాకాల సమావేశం నవంబర్-డిసెంబర్.
- ప్రకరణ 102 ప్రకారం కేంద్ర ఎన్నికల సంఘం సలహా మేరకు రాష్ట్రపతి పార్లమెంటు సభ్యులకు వివిధ కారణాలపై అనర్హులుగా ప్రకటించొచ్చు.

**సంయుక్త సమావేశం**

- సాధారణ బిల్లు విషయంలో లోక్‌సభకు, రాజ్యసభకు సమాన అధికారాలుంటాయి.
- బిల్లు విషయంలో ఉభయ సభల మధ్య వివాదం ఏర్పడితే ప్రకరణ 108 ప్రకారం రాష్ట్రపతి ఉభయ సభల సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తారు.
- దీనికి లోక్‌సభ స్పీకర్ అధ్యక్షత వహిస్తారు. నేటి వరకు 3 బిల్లులే ఉభయ సభల సంయుక్త సమావేశంలో ఆమోదించారు.
- అవి వరకట్న నిషేధ బిల్లు 1961, బ్యాంకింగ్ సర్వీస్ రెగ్యులేషన్ బిల్లు 1978, పోటా బిల్లు 2002.

**స్పీకర్, డిప్యూటీ స్పీకర్**

- లోక్‌సభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవులకు సంబంధించిన ప్రకరణ 93 ప్రకారం వీరిని లోక్‌సభ సభ్యులు ఎన్నుకుంటారు, తొలగిస్తారు.
- లోక్‌సభ రద్దయినప్పటికీ స్పీకర్ పదవి రద్దు కాదు. తిరిగి నూతన లోక్‌సభ ఏర్పడేంతవరకు స్పీకర్ పదవిలో కొనసాగుతారు.
- స్పీకర్, డిప్యూటీ స్పీకర్ తమ రాజీనామా పరస్పరం సమర్పించుకుంటారు.
- స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌ను లోక్‌సభ సభ్యులు ఎఫెక్టివ్ మెజారిటీ ద్వారా తొలగిస్తారు.
- ఎఫెక్టివ్ మెజారిటీ అంటే హాజరైన వారిలో సగాని కంటే ఎక్కువ సభ్యులు ఆమోదించాలి.
- స్పీకర్‌కు నిర్ణయాత్మక ఓటు ఉంటుంది. అయితే తనను తొలగించే తీర్మానం లోక్‌సభ పరిగణనలో ఉన్నప్పుడు లోక్‌సభకు అధ్యక్షత వహించరాదు.
- ఆ సందర్భంలో నిర్ణయాత్మక ఓటు ఉండదు. సాధారణ సభ్యుడిగానే ఓటు వినియోగించుకోవాలి.

**ప్రొటెమ్ స్పీకర్**

- రాష్ట్రపతి నియమిస్తారు. కొత్తగా ఎంపికైన సభ్యులతో పదవీ ప్రమాణ స్వీకారం చేయించడానికి సీనియర్ సభ్యుడిని ప్రొటెమ్ స్పీకర్‌గా నియమిస్తారు.
- 18వ లోక్‌సభ ప్రొటెమ్ స్పీకర్‌గా భర్తృహరి మహతాబ్ వ్యవహరించారు.

**నోట్:** స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పదవుల్లో ఏకకాలంలో ఖాళీ ఏర్పడితే సభ ఒక కొత్త స్పీకర్‌ను ఎన్నుకుంటుంది. అయితే డిప్యూటీ స్పీకర్, స్పీకర్‌గా వ్యవహరిస్తున్నప్పుడు ఆ పదవిలో ఖాళీ ఏర్పడితే రాష్ట్రపతి తాత్కాలికంగా ఒక స్పీకర్‌ను నియమిస్తారు.

**పార్లమెంటరీ కమిటీలు**

**ప్రభుత్వ ఖాతాల కమిటీ**

- పార్లమెంటరీ కమిటీలో ప్రభుత్వ ఖాతాల కమిటీ అతి ప్రాచీనమైంది.
- దీన్ని 1921లో ఏర్పాటు చేశారు.
- ఇందులో రాజ్యసభ నుంచి 7, లోక్‌సభ నుంచి 15 మంది సభ్యులు ఉంటారు.
- ఈ కమిటీకి ప్రతిపక్ష నాయకుడు చైర్మన్‌గా ఉంటారు.

**అంచనాల కమిటీ**

- అంచనాల కమిటీ అతిపెద్ద కమిటీ. ఇందులో 30 మంది సభ్యులుంటారు.
- వీరంతా లోక్‌సభకు చెందినవారే. దీన్ని నిరంతర పొదుపు కమిటీ అంటారు.
- ప్రభుత్వ ఖాతాల కమిటీ, అంచనాల కమిటీని కవలల కమిటీ అంటారు. దీన్ని 1950లో ఏర్పాటు చేశారు.

**ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ**

- దీన్ని 1964లో కృష్ణ మీనన్ కమిటీ సలహా మేరకు ఏర్పాటు చేశారు. ఇందులో 22 మంది సభ్యులు ఉంటారు.
- 15 మంది లోక్‌సభ నుంచి, ఏడుగురు రాజ్యసభ నుంచి ఎన్నికవుతారు.
- ప్రభుత్వరంగ సంస్థల పనితీరును పరిశీలిస్తుంది.

### పార్లమెంటరీ పరిభాష

**బడ్జెట్**

- బడ్జెట్‌ను ప్రకరణ 112 ప్రకారం వార్షిక ఆర్థిక పట్టిక అంటారు. ప్రస్తుతం రెండు రకాల బడ్జెట్‌లున్నాయి.
- సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను 1921లో వేరు చేశారు.
- 2017 ఆర్థిక శాఖ సంవత్సరం నుంచి రైల్వే బడ్జెట్ సాధారణ బడ్జెట్‌లో విలీనం చేశారు.

**ప్రశ్నోత్తరాల సమయం**

- రోజూ పార్లమెంటు సమావేశాలు ప్రశ్నోత్తరాలతో ప్రారంభమవుతాయి.
- చుక్క గుర్తు ప్రశ్నలకు మౌలిక సమాధానాలు ఇస్తారు.

**జీరో అవర్**

- జీరో అవర్ అనే ప్రక్రియ స్వతహాగా ఏర్పాటు చేసుకున్న పద్ధతి. దీనికి నిర్ణీత నిడివి ఉండదు.
- ఇది 1962 నుంచి అమల్లో ఉంది.
- ఇది ప్రశ్నోత్తరాల సమయం తర్వాత సభ ప్రారంభానికి ముందు ఉంటుంది.

**వాయిదా తీర్మానం**

- అత్యంత ముఖ్యమైన సమకాలీన సమస్యలను చర్చించడానికి వాయిదా తీర్మానం ప్రవేశపెడతారు.
- ఇందుకోసం 50 మంది లోక్‌సభ సభ్యులు సంతకాలు చేసి స్పీకర్‌కు నోటీస్ ఇవ్వాలి.
- ఇందులో చర్చ, ఓటింగ్ ఉంటుంది. ఇది అత్యంత శక్తిమంతమైన తీర్మానం.

**అవిశ్వాస తీర్మానం**

- దీన్ని కూడా లోక్‌సభలోనే ప్రవేశపెట్టాలి.
- 50 మంది సంతకాలు చేసి నోటీస్ ఇవ్వాలి.
- మెజారిటీ సభ్యులు తీర్మానాన్ని ఆమోదిస్తే ప్రభుత్వం రాజీనామా చేస్తుంది.

**హంగ్ పార్లమెంట్**

- ఇంతవరకు ఏడుసార్లు హంగ్ పార్లమెంట్ ఏర్పడింది. ఏ పార్టీకి సంపూర్ణ మెజారిటీ రాకపోతే హంగ్ పార్లమెంట్ అంటారు.
- ఐదో లోక్‌సభ సుదీర్ఘ కాలం కొనసాగగా 12వ లోక్‌సభ అతి తక్కువ కాలం కొనసాగింది.

**కాంపోజిట్ ఫ్లోర్ టెస్టింగ్**

- ఏ రాజకీయ పార్టీకి లోక్‌సభ లేదా రాష్ట్ర విధానసభలో సంపూర్ణ మెజారిటీ రాని సందర్భంలో వివిధ రాజకీయ పార్టీలు తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ముందుకొచ్చినప్పుడు వారి బలాబలాలను నిర్ణయించడానికి రాష్ట్రపతి లేదా గవర్నర్లు ఈ పద్ధతిని ఉపయోగించి మెజారిటీ ఉందో లేదో తెలుసుకుంటారు.

**రాజ్యాంగ సవరణ బిల్లు- పద్ధతులు**

- 20వ భాగం ప్రకరణ 368లో రాజ్యాంగ సవరణ ప్రక్రియ గురించి పేర్కొన్నారు. ఈ పద్ధతిని దక్షిణాఫ్రికా నుంచి గ్రహించారు.
- రాజ్యాంగాన్ని సవరించడానికి మూడు పద్ధతులు ఉన్నాయి.

**సాధారణ మెజారిటీ:** ఈ పద్ధతి ద్వారా కొత్త రాష్ట్రాల ఏర్పాటు, జీత భత్యాలు, రాష్ట్ర ఎగువసభ ఏర్పాటు, రద్దు మొదలగు వాటిని సవరిస్తారు.

**ప్రత్యేక మెజారిటీ:** ఈ పద్ధతి ద్వారా ప్రాథమిక హక్కులను, ఆదేశిక నియమాలను, ఇతర అంశాలను సవరిస్తారు.

**ప్రత్యేక మెజారిటీ+50 శాతం రాష్ట్ర శాసన సభల ఆమోదం:** ఈ పద్ధతి ద్వారా కేంద్ర రాష్ట్ర సంబంధాలు, అధికార విభజన, రాష్ట్రపతి ఎన్నిక విధానం, కేంద్ర సంబంధాలు, అధికార విభజన, రాష్ట్రపతి ఎన్నిక విధానం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికార పరిధిని పెంచడం రాజ్యాంగ సవరణ ప్రక్రియ మొదలగు వాటిని సవరిస్తారు. రాజ్యాంగ సవరణ బిల్లును ఏ సభలో అయినా ప్రతిపాదించవచ్చు.

- ఉభయ సభలు వేర్వేరుగా ఆమోదించాలి. ప్రతిష్టంభన ఏర్పడితే సంయుక్త సమావేశం ఉండదు. బిల్లు వీగిపోతుంది.
- రాష్ట్రపతి తప్పనిసరిగా రాజ్యాంగ సవరణ బిల్లుకు ఆమోదం తెలపాలి.

జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్

### విద్య, ఉద్యోగ సమాచారం

**తెలంగాణ జైళ్ల శాఖలో..**

తెలంగాణ జైళ్ల శాఖ తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

- మొత్తం ఖాళీలు: 28
- పోస్టులు: ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, అకౌంటెంట్ కమ్ క్లర్క్, సోషల్ వర్కర్, నర్స్ (మేల్), వార్డ్ బాయ్, సైకాలజిస్ట్/కౌన్సెలర్, పీర్ ఎడ్యుకేటర్
- ఈ పోస్టులు చంచల్‌గూడ, సంగారెడ్డి, నిజామాబాద్ సెంట్రల్ జైళ్లలో ఈ ఖాళీలు ఉన్నాయి.
- దరఖాస్తు: ఆఫ్‌లైన్/ఈ-మెయిల్‌లో
- చివరితేదీ: మే 13
- ఈ-మెయిల్: dgprisonstg@gmail.com

**సీనియర్ రెసిడెంట్లు....**

చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్&రీసెర్చ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 160
- పోస్టులు: సీనియర్ రెసిడెంట్స్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 18
- వెబ్‌సైట్: www.pgimer.edu.in

**ఏవీఎన్ఎల్ లో...**

రక్షణ శాఖ పరిధిలోని ఆర్మ్‌డ్ వెహికల్స్ నిగమ్ లిమిటెడ్ (ఏవీఎన్ఎల్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 18
- పోస్టులు: డిప్యూటీ మేనేజర్, సీనియర్ మేనేజర్, మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్
- విభాగాలు: క్వాలిటీ, మార్కెటింగ్, సైబర్ సెక్యూరిటీ, హెచ్ఆర్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- వెబ్‌సైట్: www.avnl.co.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

- గ్రూప్-డి , ఆర్,ఆర్,బి : ఫిజిక్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఎబోలాను నిరోధించే VSB-EBOV టీకాని ఎప్పుడు కనుగొన్నారు?

## ఆరోగ్యం



1. కింది వాటిలో పుట్టుకతో సంక్రమించే వ్యాధి కానిది?
   ఎ) సికిల్ సెల్ అనీమియా (Sickle cell Anaemia)
   బి) హీమోఫీలియా
   సి) ఎన్‌సెఫలైటిస్ (Encephalitis)
   డి) డౌన్స్ సిండ్రోమ్
2. కింది వాటిలో సంక్రమించే వ్యాధి (అంటు వ్యాధి) కానిది?
   ఎ) సర్వైకల్ క్యాన్సర్
   బి) స్కిజోఫ్రీనియా
   సి) ఇన్‌ఫ్లూయెంజా డి) గనేరియా
3. కింది వాటిలో బ్యాక్టీరియా ద్వారా సంక్రమించే వ్యాధి?
   ఎ) క్షయ బి) మశూచి
   సి) గవదబిళ్లలు డి) డెంగీ
4. ట్రిపోనిమా పాల్లిడం ద్వారా సంక్రమించే వ్యాధి?
   ఎ) సెప్సిస్ బి) సిఫిలిస్
   సి) డిఫ్తీరియా డి) మెనింజైటిస్
5. డిఫ్తీరియా వ్యాధి సోకిన ఎన్ని రోజులకు వ్యాధి లక్షణాలు బయటపడతాయి?
   ఎ) 7 రోజులు బి) 10 రోజులు
   సి) 2-5 వారాలు డి) 15 రోజులు
6. ప్లేగు లక్షణాలు వ్యాధి సోకిన ఎన్ని రోజులకు బయటపడతాయి?
   ఎ) 17 రోజులు బి) 2-10 రోజులు
   సి) 15 రోజులు డి) ఒక నెల
7. కింది వాటిలో ఆర్సెనిక్ వల్ల సంభవించే వ్యాధి?
   ఎ) సిలికోసిస్ బి) మెలనోసిస్
   సి) ఫ్లోరోసిస్ డి) వేరికోసిస్
8. ట్రైకోఫైటాన్ వల్ల సంభవించే వ్యాధి?
   ఎ) అథ్లెట్స్ ఫుట్ బి) ధోబీ ఇచ్
   సి) యూమైసిటోమా డి) మైసిటోమా
9. కింది వాటిలో శరీరావయవాలకు సంక్రమించే వ్యాధి?
   ఎ) మైసిటోమాపెడిస్
   బి) టినియా క్రూరిస్
   సి) యూమైసిటోమా
   డి) టినియా పెడిస్
10. లీసా వైరస్ (Lyssa Virus) ద్వారా సంక్రమించే వ్యాధి?
    ఎ) ఇన్‌ఫ్లూయెంజా-A
    బి) రేబిస్
    సి) మశూచి
    డి) గవదబిళ్లలు
11. ఎబోలా వైరస్‌ను నిరోధించే టీకా VSB-EBOV ని ఎప్పుడు కనుగొన్నారు?
    ఎ) 2015, డిసెంబర్
    బి) 2015, నవంబర్
    సి) 2016, డిసెంబర్
    డి) 2016, నవంబర్
12. 1880లో వ్యాధి నిరోధకత విధానాలను అభివృద్ధి చేసింది?
    ఎ) ఎడ్వర్డ్ జన్నర్ బి) రాబర్ట్ హుక్
    సి) లూయా పాశ్చర్ డి) రోనాల్డ్ రాస్
13. శరీరంలోకి సూక్ష్మజీవులను గానీ, వాటి భాగాలను గానీ ప్రవేశపెట్టడం ద్వారా సంక్రమించే అసంక్రామ్యత ?
    ఎ) నిష్క్రియాత్మక అసంక్రామ్యత
    బి) క్రియాత్మక అసంక్రామ్యత
    సి) కృత్రిమ క్రియాత్మక అసంక్రామ్యత
    డి) ఎ, బి
14. టీకాల ద్వారా నిర్మూలించడాన్ని లక్ష్యంగా పెట్టుకొన్న మొదటి వ్యాధిని గుర్తించండి.
    ఎ) రేబిస్ బి) మశూచి
    సి) ఎబోలా డి) ఆంత్రాక్స్
15. చివరిసారి మశూచి వ్యాధి ఉనికి ఎక్కడ బయటపడింది?
    ఎ) దక్షిణాఫ్రికా బి) పశ్చిమ ఆఫ్రికా
    సి) సోమాలియా డి) నైజీరియా
16. ప్రపంచ ఆరోగ్య సంస్థ ద్వారా 1988 వరకూ పూర్తిగా నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకున్న వ్యాధి?
    ఎ) మశూచి బి) ఆటలమ్మ
    సి) పోలియో డి) తట్టు
17. ఎంత తలసరి ఆదాయం (GDP- అమెరికా డాలర్లలో) ఉన్న దేశాల్లో Global Alliance for Vaccines and Immunizationను ఏర్పాటు చేస్తున్నారు?
    ఎ) 1000 డాలర్లు
    బి) 1000 డాలర్ల కంటే తక్కువ
    సి) 1000-5000 డాలర్లు
    డి) 5000-10000 డాలర్లు
18. National Rural Health Missionను ఎప్పుడు ప్రారంభించారు?
    ఎ) 2005 బి) 2013
    సి) 2004 డి) 2014
19. మిషన్ ఇంద్రధనుష్‌ను ప్రారంభించింది?
    ఎ) 2014, డిసెంబర్ 24
    బి) 2015, డిసెంబర్ 24
    సి) 2014, డిసెంబర్ 25
    డి) 2015, డిసెంబర్ 25
20. మిషన్ ఇంద్రధనుష్‌లో అందించే 7 వ్యాధుల టీకాలకు అదనంగా ఏ వ్యాధులకు టీకాలను అందించనున్నారు?
    ఎ) Japanese Encephalitis
    బి) HIB సి) ఎ, బి
    డి) రోటా, రూబెల్లా వైరస్‌లు
21. 2005 నుంచి సార్వత్రిక వ్యాధి నిరోధక కార్యక్రమంలో ప్రధానంగా దేన్ని అమలు చేస్తారు?
    ఎ) Mission Indradhanush
    బి) Chil Survival and Safe Motherhood Programme
    సి) National Rural Health Mission
    డి) ఎ, బి
22. జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగమైనది?
    ఎ) జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్
    బి) జాతీయ పట్టణ ఆరోగ్య కార్యక్రమం
    సి) ఎ, బి
    డి) మిషన్ ఇంద్రధనుష్
23. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ (NHRM)ను ఆరోగ్య అవసరాల కోసం ఎన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు?
    ఎ) 18 బి) 25
    సి) 12 డి) 10
24. మిషన్ ఇంద్రధనుష్ మొదటి దశలో భాగంగా ఎన్ని జిల్లాల్లో కార్యక్రమాలను అమలు చేస్తున్నారు?
    ఎ) 82 బి) 18
    సి) 100 డి) 201
25. Universal Immunization Programmeలో భాగంగా అందించని టీకా?
    ఎ) ధనుర్వాతం టీకా
    బి) హెపటైటిస్-బి
    సి) డయేరియా డి) తట్టు టీకా
26. పోషకాహార లోపం వల్ల సంభవించే వ్యాధులను జతపరచండి.
    ఎ. క్వాషియోర్కర్ (Kwashiorkor) 1. విటమిన్-డి
    బి. రికెట్స్ 2. ప్రొటీన్స్
    సి. స్కర్వీ 3. నియాసిన్
    డి. పెల్లాగ్రా 4. విటమిన్-సి
    ఎ) ఎ-2, బి-4, సి-1, డి-3
    బి) ఎ-2, బి-1, సి-4, డి-3
    సి) ఎ-4, బి-2, సి-1, డి-3
    డి) ఎ-2, బి-1, సి-3, డి-4
27. జతపరచండి.
    ఎ. జన్మతః సంక్రమించే వ్యాధి 1. ఇన్‌ఫ్లూయెంజా
    బి. అంటు వ్యాధి 2. సికిల్ సెల్ అనీమియా
    సి.పోషకాహార లోపం 3. స్కిజోఫ్రెనియా
    డి. మానసిక అసమతౌల్యం 4. స్కర్వీ
    ఎ) ఎ-2, బి-1, సి-4, డి-3 బి) ఎ-2, బి-4, సి-1, డి-3
    సి) ఎ-3, బి-4, సి-2, డి-1 డి) ఎ-2, బి-4, సి-3, డి-1
28. జతపరచండి.
    ఎ. బ్యాక్టీరియా 1. ఎబోలా
    బి. వైరస్ 2. మలేరియా
    సి. ప్రొటోజోవా 3. డీసెంట్రీ
    డి. ఫంగి 4. ధోబి ఇచ్
    ఎ) ఎ-3, బి-1, సి-2, డి-4 బి) ఎ-3, బి-2, సి-4, డి-1
    సి) ఎ-3, బి-2, సి-1, డి-4 డి) ఎ-3, బి-4, సి-2, డి-1
29. జతపరచండి.
    ఎ. మశూచి 1. 1-4 రోజులు
    బి. గవదబిళ్లలు 2. 1-2 రోజులు
    సి. డీసెంట్రీ 3.16-18 రోజులు
    డి. కలరా 4. 12 రోజులు
    ఎ) ఎ-4, బి-2, సి-3, డి-1
    బి) ఎ-4, బి-3, సి-2, డి-1
    సి) ఎ-4, బి-2, సి-1, డి-3
    డి) ఎ-4, బి-3, సి-1, డి-2
30. జతపరచండి.
    ఎ. డీసెంట్రీ 1. రిమాంటడిన్
    బి. మధురా ఫుట్ 2. ఆంపిసిలిన్
    సి. ఇన్‌ఫ్లూయెంజా 3. కెటో కోనజోల్
    డి. గనేరియా 4. పెన్సిలిన్
    ఎ) ఎ-2, బి-3, సి-4, డి-1
    బి) ఎ-3, బి-2, సి-1, డి-4
    సి) ఎ-2, బి-3, సి-1, డి-4
    డి) ఎ-3, బి-1, సి-2, డి-4
31. జతపరచండి.
    ఎ. కార్సినోమా 1. కండర కణాలు
    బి. సర్కోమా 2. చర్మ కణాలు
    సి. లింఫోమాస్ 3. వివిధ గంథ్రులకు సంబంధించిన కణాలు
    డి. అడినోమాస్ 4. రోగనిరోధక వ్యవస్థలోని కణాలు
    ఎ) ఎ-2, బి-1, సి-3, డి-4 బి) ఎ-4, బి-3, సి-1, డి-2
    సి) ఎ-2, బి-3, సి-1, డి-4 డి) ఎ-4, బి-1, సి-3, డి-2
32. జతపరచండి.
    ఎ. Universal Immunization Programme 1. 2002
    బి. National Health Policy 2. 1985
    సి. National Rural Health Mission 3. 2013
    డి. National Urban Health Mission 4. 2005
    ఎ) ఎ-1, బి-2, సి-4, డి-3 బి) ఎ-2, బి-1, సి-4, డి-3
    సి) ఎ-3, బి-1, సి-2, డి-4 డి) ఎ-2, బి-1, సి-3, డి-4
33. డిఫ్తీరియాకు సంబంధించి సరైన వాక్యాలను గుర్తించండి.
    1- ఇది కార్ని బ్యాక్టీరియం డిఫ్తీరియో వల్ల సంభవిస్తుంది
    2- గొంతు నొప్పి, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి
    3- లింఫ్ నోడ్స్ వల్ల మెడలో వాపు సంభవిస్తుంది
    ఎ) 1, 2 బి) 2, 3
    సి) 1, 3 డి) 1, 2, 3
34. కింది వాటిలో ఎబోలా వైరస్‌కు సంబంధించి సరైనవి గుర్తించండి.
    1- దక్షిణాఫ్రికాలో అధిక మరణాలు సంభవించడానికి కారణమయ్యే వ్యాధి
    2- 2016, డిసెంబర్‌లో VSV- EBOVను ఈ వ్యాధి నిరోధక టీకాగా గుర్తించారు
    ఎ) 1 బి) 2
    సి) 1, 2 డి) పైవేవీ కావు
35. గనేరియాకు సంబంధించి కింది వాటిలో సరికానివి గుర్తించండి.
    1- ఇది లైంగిక సంభోగం వల్ల వ్యాప్తి చెందుతుంది
    2- ఈ వ్యాధి లక్షణాలు 15 రోజుల్లో బయటపడతాయి
    3- పెన్సిలిన్, సల్ఫా డ్రగ్స్ ఉపశమనం కలిగిస్తాయి
    ఎ) 1, 2 బి) 2, 3
    సి) 1, 3 డి) 1, 2, 3
36. ఆంథ్రాక్స్‌కు సంబంధించి సరైన వాక్యాలను గుర్తించండి.
    1- ఆంథ్రాక్స్ అనేది వైరస్ ద్వారా సంభవించే వ్యాధి
    2- ఇది బాసిల్లస్ ఆంథ్రాసిస్ ద్వారా వ్యాపిస్తుంది
    3- పశువులు, గుర్రాల ద్వారా వ్యాప్తి చెందుతుంది
    4- పెన్సిలిన్, టెట్రాసైక్లిన్‌లు ఉపశమనం కలిగిస్తాయి
    ఎ) 1, 2, 3, 4 బి) 2, 3, 4
    సి) 1, 3, 4 డి) 1, 2, 4
37. గొంతు వాపునకు సంబంధించి సరైన వాక్యాలను గుర్తించండి.
    1- ఇది స్ట్రెప్టోకోకస్ బ్యాక్టీరియా వల్ల సంభవిస్తుంది
    2- జ్వరం, దగ్గు, గొంతులో మంట వంటి లక్షణాలు కనిపిస్తాయి
    3- వ్యాధి లక్షణాలు 12 రోజుల్లో కనిపిస్తాయి
    ఎ) 1, 2 బి) 2, 3
    సి) 1, 3 డి) 1, 2, 3
38. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
    1- మశూచి వ్యాధి Variola బ్యాక్టీరియా వల్ల సంభవిస్తుంది
    2- రోగ లక్షణాలు వ్యాధి సోకిన 12 రోజుల్లో బయటపడుతుంది
    ఎ) 1 బి) 2
    సి) 1, 2 డి) పైవేవీ కావు

**గ్రూప్-డీ, ఆర్ఆర్‌బీ ప్రత్యేకం**
**సైన్స్ అండ్ టెక్నాలజీ**

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1.సి | 2.బి | 3.ఎ | 4.బి | 5.సి |
| 6.బి | 7.బి | 8.ఎ | 9.సి | 10.బి |
| 11.సి | 12.సి | 13.సి | 14.బి | 15.సి |
| 16.సి | 17.బి | 18.ఎ | 19.సి | 20.సి |
| 21.సి | 22.సి | 23.ఎ | 24.డి | 25.డి |
| 26.బి | 27.ఎ | 28.ఎ | 29.డి | 30.సి |
| 31.ఎ | 32.ఎ | 33.డి | 34.సి | 35.సి |
| 36.బి | 37.ఎ | 38.బి | | |

తెలుగు అకాడమీ సౌజన్యంతో..